విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 20, జనవరి 2025 | 8 పేజీలు

విశాఖ ఉక్కు సరే! కడప ఉక్కు సంగతేమిటి?

- లోకేష్‌కు పదవి ఇవ్వాలనే నాయకులు కడప ఉక్కును అడగలేరా

: కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి -5లో

సీఎం హామీలకు 24 గంటల్లోనే...

కార్యరూపం

పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్తూర్ల విష్ణు వందన కుటుంబానికి ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించారు. వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత దివస్ (ప్రతి నెల 3వ శనివారం) అమలుకు శ్రీకారం చుట్టేందుకు శనివారం మైదుకూరు మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినాయకనగర్ లో నివాసముంటున్న వెల్తూర్ల విష్ణు వందన నివాసాన్ని సందర్శించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చు అన్న ప్రభుత్వ సూచనలను తూచా పాటిస్తూ ఇంట్లోనే కిచెన్ గార్డెన్, పూల మొక్కలను పెంచుతూ ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన గృహిణీ విష్ణు వందనను అభినందిస్తూ వారి కుటుంబ జీవన స్థితిగతులను, కుటుంబ సభ్యుల విద్య ఉద్యోగ ఉపాధి ఆదాయ వనరులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వందన కుటుంబ సభ్యులు వారి కుటుంబ జీవనం మెరుగు కోసం, కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ప్రభుత్వ సాయం కోరుతూ వినతి పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది. వారికి తప్పక సాయం చేస్తామని హామీఇస్తూ అర్హతలను -5లో

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- వెలిగల్లు జలాశయం నుంచి ఆరు మండలాలకు తాగునీరు
- రూ.240 కోట్లతో 700 పల్లెలకు తాగునీటికి ప్రతిపాదనలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు : రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా,క్రీడ,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండలంలోని గుండ్ల చెరువు పంచాయతీ పసుపుల వాండ్ల పల్లెలో పర్యటించారు. మంచినీరు, భూ సమస్యల గురించి పలువురు టిడిపి నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా గ్రామాలలో ఇప్పటికే మంచినీటి బోర్లు వేయించామని ఆయన పేర్కొన్నారు.కానీ ఇంకా చాలా గ్రామాలలో -5లో

పిచ్చికుక్క వీరంగం

30 మందిపై దాడి

విశాలాంధ్ర- మదనపల్లె : మొలకలచెరువు మండలంలో ఆదివారం పిచ్చికుక్క వీరంగం సృష్టించింది. అడవిచెరువు గ్రామం వద్ద జనం గుంపులోకి చొరబడిన పిచ్చికుక్క అక్కడున్న పలువురిపై తీవ్రంగా దాడి చేసి కాటు వేసింది. అక్కడ నుంచి పరుగులు పెడుతూ చౌడ సముద్రం, అడవినాయుని చెరువుపల్లి, గుట్టకిందపల్లి, గూడుపల్లి ప్రాంతాల్లోకి చొరబడి అక్కడ ఆ ప్రాంతవాసులపై దాడిచేసి కాటు వేసి తీవ్ర గాయాల పాలు చేసింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మొలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి పరుగులు పెట్టారు. అయితే అక్కడ కుక్క కాటుకు ఇచ్చే రేబిస్ ఇంజక్షన్లు అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యను తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి -5లో

పట్టణం సమస్యల వలయం !

- లీకులతో చిక్కులు, దోమల జాతర- అడుగడుగునా గండమే
- ఆక్రమణలతో బాటసారుల ఆపసోపాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పన్నుల వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ సదుపాయాలు కల్పించడంలో నగర పంచాయతీ యంత్రాంగం విఫల మవుతోంది. దీంతో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. తాగు నీరు, అధ్వాన్న పారిశుధ్యం, రహదారులతో పట్టణవాసులు నిత్యం అవస్థలు పడుతున్నారు. శివారు ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ఎర్రగుంట్ల పురపాలిక ఉంది. దశాబ్దాల క్రితం వేసిన మంచినీటి పైపులైన్లు నేటికీ వినియోగంలో ఉన్నాయి. కాలం చెల్లిపోవడంతో ఇవి తరచూ లీకులకు గురవుతున్నాయి. వీటికి మరమ్మత్తులు చేపట్టేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. మరమ్మత్తుల కోసం గోతులు తవ్వాల్సి వస్తోంది.

దోమల జాతర: అధ్వాన్న పారిశుధ్యం, నివాసాల మధ్యలో ఖాళీ స్థలాలు, వ్యర్థాలతో నిండిన మురుగుకాలువలతో దోమలు జాతర చేస్తున్నాయి. వీధుల్లోని ఉన్న కాలువలను వారానికి ఒక్కసారైనా శుభ్రం చేయకపోవడంతో దోమలు దండ యాత్ర చేస్తున్నాయి. వీటి కాటుకు గురై నిత్యం ఎంతో మంది జ్వరాల బారిన పడుతున్నారు. వీధుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. గత నెలలో జరిగిన పురపాలిక కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరగా వెంటనే ఫాగింగ్ పనులు ప్రారంభించి దోమలను నియంత్రిస్తామని సాక్షాత్తు కమీషనర్ శేషఫణి ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు.

ఆక్రమణల్లో కాలువలు: పట్టణంలోని ప్రధాన కూడలి నాలుగురోడ్లలో ట్రాఫిక్ సమస్యకు మూలకారణంగా నిలుస్తున్న ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. వ్యాపారులు మురుగుకాలువలను సైతం తమ ఆధీనంలోకి తీసుకొని వాటిపైనే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ద్విచక్రవాహన దారులు తమ వాహనాలను ఎక్కడ పడితే -4లో

మెడికో కేసులో నిందితుడికి శిక్ష ఖరారుపై హర్షం

విశాలాంధ్ర- వేంపల్లి: కోల్ కతాలో గత ఏడాది జరిగిన మెడిసిన్ ట్రైనీ వైద్యురాలి హత్య కేసులో ఆ రాష్ట్ర హైకోర్టు నిందితుడికి శిక్ష ఖరారు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, శివలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు 8వ తేదీన కోల్ కతాలోని ఆర్ జి కర్ కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై బలాత్కారము తరువాత హత్య జరిగిందన్నారు. ఈ కేసులో మాజీ పౌర పోలీస్ వాలంటీర్ సంజయ్ రాయ్ పై సిబిఐ కేసు నమోదు చేసిందన్నారు. ఈ కేసులో సాక్షాధారాలను పరిశీలిం చిన తర్వాత నేరం రుజువు కావడంతో సోమవారం నిందితుడికి కోర్టు శిక్ష ఖరారు చేయనుందని వారు తెలిపారు. యావజ్జీవ కరాగార శిక్ష లేదా మరణశిక్ష అన్న అంశం సోమవారం వెలువరించనున్న కోర్టు తీర్పుపై ఆధారపడి ఉందన్నారు. ఈ తీర్పు వెల్లడించే ముందు నిందితుడి వాదనలు కూడా వింటామని కోర్టు స్పష్టం చేసినట్లు వారు వెల్లడించారు. ఏది ఏమైనా ట్రైనీ వైద్యురాలిపై హత్య కేసులో నిందితుడికి శిక్ష ఖరారు చేస్తూ కోర్టు తీర్పునివ్వడం హర్షనీయమని వారు పేర్కొన్నారు.

ప్రజల మనిషి అంజద్ బాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసిన అంజాద్ భాష ఎప్పటికీ ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పోరాటం చేసే యోధుడు అంజద్ భాష అని ప్రముఖ ఆడిటర్ తౌహీద్ ఖాన్ అన్నారు. ఆదివారం రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష నివాసంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా లో కష్టపడే వారికి ఫలితం ఉంటుందన్నారు. అందులో భాగంగానే మా నాయకులు ఎస్ అంజద్ భాష కు నగర అధ్యక్షులుగా ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి ఎన్నో పదవులు అలంకరించాలని ఆయన కోరారు. మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుం దన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు పట్టడం కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సామాజిక ఉద్యమకారుడు మహాకవి వేమన

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: మూఢ, అంద విశ్వాసాలను విడాలని ప్రపం చానికి చాటి చెప్పిన మహాకవి వేమన భవిష్యత్తు ఆలోచన కలిగిన మహా జ్ఞాని అని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి తెలిపారు.యోగి వేమన జయంతి పురస్కరించుకొని ఆదివారం రాజీవ్ మార్గ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేమన 400 సంవత్సరాల క్రితమే భవిష్యత్తు ప్రజలను ఉద్దేశించి వేలాది పద్యాలను ప్రపంచ ప్రజలకు అందించారని, వాటిలో ఎంతో నిగాడ సత్యం దాగి ఉందని ప్రతి ఒక్కరూ వేమన పద్యాలను చదివి తెలుసుకోవాలని ఆయన కోరారు.కడప జిల్లాలో వేమన ఒక వేగుచుక్క అని, కడప జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి ముని రెడ్డి రమేష్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ మహాకవి యోగి వేమన

విశాలాంధ్ర-కడప రూరల్: దేశం గర్వించదగ్గ మహాకవి యోగి వేమన అని పలువురు వక్తలు కొనియాడారు. పులివెందుల పట్టణ పరిధిలోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రెడ్డి సంఘం నాయకులు హోలుగంగాధరరెడ్డి, విశిష్టఅతిథిగా హాజరైన విశ్రాంత డిగ్రీకళాశాల అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర రెడ్డి తదితరులు యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం రెడ్డివెల్ఫేర్ సొసైటీ సహకారంతో 30మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశంగర్వించదగ్గ మహాకవి మన కడపజిల్లావాసి కావడం మనందరి అదృష్టమని, ఆయన ప్రవచించిన నీతిపద్యాలు ప్రతి తెలుగువారి నోళ్ళలో నిత్యం నానుతుంటాయన్నారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, హిందూ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్ ఆర్ వి ప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు యడుగూరి శ్రీనివాస రెడ్డి, రెడ్డివెల్ఫేర్ సొసైటీ పులివెందుల నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో : మహాకవి యోగివేమన రాయలసీమ వాసి కావడం మనకెంతో గర్వకారణం అని వక్తలు కొనియాడారు. లింగాల మండలం ఇప్పట్లో గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో శ్రీ యోగి వేమన జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ యోగి వేమారెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. యోగి వేమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, తెలుగు రాష్ట్రాల నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓ రసూల్, లీలావతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కిరణ్ కుమార్ రెడ్డి, రఘునాథ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, బాల గంగిరెడ్డి, వీరారెడ్డి లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని వృద్ధులు వేద మండలాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వ్యాప్తంగా ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు రెండు వారాలపాటు ఇంటింటి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే సర్వే కార్యక్రమం ప్రారంభం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ, జిల్లా న్యూక్లిస్ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిలు చెప్పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరము కుష్టువ్యాధి ఇంటింటి సర్వేను అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్టు వ్యాధిని గుర్తించి చికిత్స ను అందిస్తాము అనే తీమ్ తో చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా లోని 60పిహెచ్ సిల వైద్యులకు, కుష్టువ్యాధి నోడల్ అధికా రులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. క్షేత్రస్తాయిలో సర్వే చేయనున్న ఆశాకార్యకర్తలకు, పురుష వాలంటీర్ లకు ఆయా పిహెచ్ సిలలో ఇం టింటి సర్వేపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 2వ తేదీ వరకు ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఆశాకార్యకర్తలు, ఎంపిక చేయబడిన మగ కార్యకర్తలు చేస్తారని తెలిపారు. తొలిదశ లోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం వల్ల అంగవైక ల్యం రాకుండా నివారించవచ్చునని తెలిపా రు. సర్వే కొరకు ఏ రోజు వారి గ్రామానికి వస్తారు అనే సమాచారం ఆశాకార్యకర్తలు ముందు రోజు తెలియచేస్తారని తెలిపారు. కుష్టువ్యాధి సర్వే కు సహకరిద్దాం -కుష్టువ్యాధి లేని సమాజాన్ని సాధిద్దాం.

ఘనంగా బధిర మహిళలకు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ కడప అసోసియేషన్ ఫర్ డెఫ్ వారి ఆధ్వర్యంలో 7 వ సంవత్సర సంక్రాంతి వేడుకలు సందర్భంగా బధిర మహిళలకు ముగ్గుల పోటీలు కడప బాలికల కళాశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది అని ధరణి కుమారి ఏపీ ఎఫ్ డి డబ్ల్యు తెలిపారు. ముఖ్య అతిధులుగా టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శీ మాసాపేట శివ ఐ ఈ ఆర్య టి శోద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి బధిర మహిళలు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టకుంటున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం సంతోషదాయకం అని వారు అన్నారు. మహిళలు, పిల్లలు అన్ని మండలాల వారు అందరు ఉత్సాహ0గ పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేశారని ధరణి కుమారి అన్నారు. కార్యక్రమంలో షైక్ రహ్మతుల్లా ఉపాధ్యక్షులు, , షైక్ ఇర్ఫాన్ లక్ష్మీ కిషోర్ బదిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు , ఇర్ఫాన్ ప్రధాన కార్యదర్శి, వెంక బాల రెడ్డి , స్పోర్ట్ పెడరేషన్ అఫ్ డేఫ్ శివ నాగ సంతోష్ ,కడప, పాల్గొన్నారు. కార్యక్రమంలో 100 మంది పైన బధిర మహిళలు పురుషులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అతిధుల చేతుల మీదుగా అందజేశారు.ముగ్గుల పోటీలో ఫస్ట్ రేణుక కడప, సెకండ్ బుజ్జి బోడెదుల పల్లి, థర్డ్ రెడ్డి ప్రసన్న కడప, అదేవిధంగా చెన్ బాల్ లో మొదటీ రెండవ బహుమతులు శ్రావణి , బుజ్జి, మైండ్ విన్ లో మొదటి రెండవ బహుమతి శ్యామల, గౌరీ, మైండ్ గేమ్ పిల్లల్లో మొదటి, రెండవ బహుమతి శివ నిషిత, సమీర గెలుపొందారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లె: పశుసంవర్ధక శాఖ, అధికారుల ఆధ్వర్యంలో సుండుపల్లి, మండలంతోపాటు వీరబల్లి మండలంలో పది రోజులపాటు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయ సంచాలకులు కే విజయకుమార్ పేర్కొన్నారు. నేటి నుండి జనవరి 31 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఒకేరోజు రెండు గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు,ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు,మేకలకు నట్టాల నివారణ చేయడం జరుగుతుంది. రైతులు అందరూ ఈ అవకాశం ని వినియోగించుకోవాలన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని ఉల్లిగడ్డపోడు హరిజనవాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీడర్ దమ్ము రఘు అద్వర్యంలో నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు దమ్ము రఘు విలువైన బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఆటల పోటీల వలన మానసిక ఉల్లాసం లబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఉల్లాసంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'వేమన' పద్యం సమాజ దిక్సూచి

విశాలాంధ్ర-కడప వైవీయూ : పేద, ధనిక అసమానతలను కులమత భేదాలను, మూఢ విశ్వాసాలను, తూర్పారబట్టిన వేమన పద్యాలు సమాజ దిక్సూచిలని అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. వేమన జయంతి సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉపకులపతి ఆచార్య కృష్ణా రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ , కలసి వేమన విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈనాటికీ సమాజంలో ప్రజల మధ్య సంభాషణల్లో సామెతలు, జాతీయాల రూపంలో వేమన పద్యాలను ఈనాటికి గుర్తు చేసుకుంటూనే ఉన్నామన్నారు. తేలికైన పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అందిం చిన ప్రజాకవి వేమన అని ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ రెడ్డి అన్నారు. వేమనను సి.పి.బ్రౌన్ వెలుగులోకి తీసుకురావడమే కాక ఆ పద్యాలను ఆంగ్లంలోకి అనువదించి వేమనను విశ్వకవిని చేశాడన్నారు.

ఆలయాలు ఆధ్యాత్మిక శాంతికి నిలయాలు

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: ఆలయాలు ఆధ్యాత్మిక శాంతికి నిల యాల ని ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల అమలు కమిటీ మాజీ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తెలిపారు. సంబేపల్లె మండలం గుట్టపల్లె గ్రామం, అంకిరెడ్డిగారిపల్లె చెందిన దండు నరసింహా రెడ్డి, ఆయన కుమారులు దండు రామసుబ్బారెడ్డి, దండు శ్రీధర్ రెడ్డిల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమా లకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ రామాలయం లేని ఊరు ఉండదని, అంకిరెడ్డిగారి పల్లె ప్రజలు కలిసి నూతన రామాలయం నిర్మించు కోవడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడవాలని, సమాజ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రు డన్నారు. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువే లోక కల్యాణం కోసం రాముడిగా అవతరించి, దుష్ట శిక్షణ చేశాడని, రామాయణం తెలుపుతుందన్నారు. తండ్రికి ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తేనని తెలిపారు. రాముడితో పాటు సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా కొన్ని ధర్మాలకు ప్రతీకలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి, సంబేపల్లె నాయకులు వివిప్రతాప్ రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, ఎస్ సోమవరం మాజీ సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు, రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాజధాని ప్రాంతంలో చేపట్టే ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్)మాజీ జిల్లా నాయకులు ప్రభాకర్ కోరారు ఆదివారం బి.మఠం మండలంలో ఏఐవైఎఫ్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా 15వ మహాసభలు ఈనెల 25, 26 తేదీలలో బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత తరలిరావాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటి భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వకపోవడంతో ప్రభుత్వం కుప్ప కూలిపోయిందని గుర్తు చేశారు . ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే అన్ని రకాల ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. లేకపోతే కేవలం రాజధాని ప్రాంత వారికే రాజధానిలో ఉద్యోగాలు దక్కి ప్రాంతీయ అసమానతలు మరిగిపోతాయని వారు తెలిపారు రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతిని ఫ్రీ జోన్ చేసి అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫ్రీ జోన్ చేస్తూ ఉత్తర్వులు చేయాలని వారు కోరారు ఎఐవైఎఫ్ కడప జిల్లా 15వ మహాసభలు ఈనెల 25 26 తేదీలలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువకులు నిరుద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. నాయకులు రాజు, సుజన్ కుమార్,ఓబులేసు,లోకేసు,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా గోబ్యాక్.. గోబ్యాక్

నల్లబ్యాడ్జీలతో సిపిఐ నిరసన

విశాలాంధ్ర - బద్వేలు : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్ర పర్యటన వ్యతిరేకిస్తూ అన్ని మండల కేంద్రాలలో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం పిపి కుంట వద్ద గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీర శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా పనిచేస్తున్నటువంటి అమిత్ షా ఆంధ్ర పర్యటించడం సిగ్గుచేటు అని ఆంధ్రప్రదేశ్లో ఉన్న పర్యటనకి ఏ ముఖం పెట్టుకొని వచ్చినావని ఆయన విమర్శించారు. పార్లమెంటు సమావేశాలలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, దేశం గర్వించదగ్గ మహా వ్యక్తి అయిన బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అవ మాన పరచడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ ఖండిం చాలని ఆయన కోరారు. అంతేకాకుండా భారతదేశంలో రాజ్యాంగ బద్ధంగా అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా రాజ్యాంగాన్ని సవరించాలంటూ రాజ్యాంగాన్ని తూట్లు పొడవడం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి రమణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేష్ నాయకులు కిరణ్ సుబ్బరాయుడు ఓబులమ్మ,సుప్రజ బిబి తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనితను కలసిన బాధితులు

విశాలాంధ్ర-గాలివీడు: గేటు నాలుగురోడ్ల కూడలిలో నివాసాలు కోల్పోయిన బాధితు లు హోం మంత్రి వంగల పూడి అనితను కలిసి న్యాయం చెయ్యాలని కోరారు. సోమవా రం టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం లో బాధితు లు మంత్రిని కలిసి తమ గోడును వినిపించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గాలివీడు గేటు నాలుగురోడ్ల కూడలిలో దశాబ్దాల కాలంగా తాము చిరు వ్యాపారాలు చేసుకుంటూ అక్కడే శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నా మన్నారు. అయితే అధికారులు మాత్రం సర్వే నంబర్ 2266 ఆర్ అండ్ బీ స్థలంలో అక్రమంగా ఉన్నారంటూ అధికారులు నిర్దాక్షిణ్యంగా తమ నివాసాలు కూల్చేశారం టూ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అదే చోట మరికొన్ని ధనికుల భవంతులు ఉన్నప్పటికీ వారికి కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా నిరు పేదలమైన తమ నివాసాలను మాత్రమే కూల్చేయడం అన్యాయం అంటూ మంత్రి ఎదుట వాపోయారు. వెంటనే స్పందించిన మంత్రి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చారవాణి ద్వారా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

ఆశల పల్లకిలో తెలుగు తమ్ముళ్లు

-పార్టీ జెండా మోసిన వారిని పట్టించుకోవడం లేదన్న విమర్శ



విశాలాంధ్ర -అట్లూరు: బద్వేల్ నియోజకవర్గం నాయకు లు కార్యకర్తల్లో ఆశలు చిగురి స్తున్నాయి. దీనికి కారణం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు వారం రోజుల క్రితం తెలుగు దేశం పార్టీకి చెందిన మంత్రులు ,ఎంపీలు ,జోనల్ స్థాయి నాయ కులతో అమరావతిలో సమావేశమైనట్లు విశ్వసనీయ మైన సమాచారం. ఈ సమావేశంలో స్థాయి నాయకు లతోపాటు కార్యకర్తలకు ఎటువంటి నామినేటెడ్ పదవులు కేటాయించాలో సమావేశంలో చర్చ జరిగి నట్టు తెలుస్తుంది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తయిన సంద ర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించా రు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ కష్టపడ్డ ద్వితీ య శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చా రన్న భావన మదిలో ముద్ర వేసుకుంది. ఇప్పటికే రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా పరిటాల వెంకటసుబ్బయ్య, ఇదేవిధంగా క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా వేణు గోపాల్ ను నియమించగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈనేపథ్యంలో పలువురు నాయకులు కార్యకర్తల లో ఆశా భావం వ్యక్తమౌతుంది. బద్వేల్ నియోజకవర్గం లో టిడిపిలో వర్గ విభేదాలతో కొట్టిమిట్టాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీ జెండా మోసిన వారిని నియోజవర్గ ఇంచార్జ్ పట్టించుకోవడం లేదన్న విమర్శ లు ఉన్నాయి. అలాగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పసుపు జెండా మోస్తున్న సైనికులు ఎంతో మంది ఉన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరా టాలు నిర్వహించిన వారు ఉన్నారు. వీరంతా పదవు లపై ఆశలు పెట్టు కొనిఉన్నారు. అయితే ఎన్నికల ముందు వైఎస్ఆర్సిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారు మాత్రమే చక్రం తిప్పు తుండడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అసంతృప్తి సెగలు కక్కుతుంది. ఈ నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ 1 కాంట్రాక్ట ర్ మంచూరు. సూర్యనారా యణ రెడ్డి కు రాష్ట్రస్థాయి లో నామినేటెడ్ పోస్ట్ ఇచ్చి గుర్తించాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.

నేటి నుండి మూగజీవాలకు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామా పంచాయతీల వారీగా గ్రామాలలో గొర్రెల మూగజీవాలకు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని సంవర్ధకశాఖ జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండలం లోని అన్ని పంచాయతీలో గ్రామాల వారిగా పశువుల ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు, సహాయ సంచాలకులు అధికారి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు సోమిరెడ్డి పల్లె, పలుగురాళ్లపల్లె, మల్లేపల్లి తోట్లపల్లి, ముదమాల, డి అగ్రహారం, కమ్మవారిపల్లె, గోపిరెడ్డి పల్లె, నాగిశెట్టిపల్లె గొల్ల వీడు, జి నర్సింగాపురం గ్రామాలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు వైద్యాధికారు లు వారి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వయించి పాడి రైతులకు వు మూగజీవాలకు మందులను ఇవ్వడం జరుగుతుందని పాడిపశు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

బద్వేలు మాజీ ఎమ్మెల్యేతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : బద్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిరకాల మిత్రుడు శివరామకృష్ణయ్యను మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డి కలిసి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు సాలువులతో సత్కరించారు ఈ సందర్భంగా రఘురామిరెడ్డి బద్వేల్ ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డి మాట్లాడు తూ తన నివాసంలో కలిసి మర్యాదపూర్వకం గా కలవడం అభినందనీయం ఉందని తను చేసిన బద్వేల్ నియోజకవర్గానికి ప్రజలకు ఎంతో సేవలు చేశారని ఈరోజు ఆయన ఆత్మీ యంగా గురుస్వామిగా గురుభక్తితో ఉండడం అభినందనీయంగా ఉన్నారని ఆయనను కలవడం తను సంతోషంగానే భావిస్తున్నా మని వారు పేర్కొన్నారు వీరి వెంట బ్రహ్మం గారిమఠం జడ్పిటిసి సభ్యులు, రామ గోవింద రెడ్డి మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, దువ్వూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడిపాటి బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగదీష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రా నికి చెందిన రాజంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్ స్వామి జన్మదిన వేడుకలను బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సమక్షంలో,బస్టాండ్ కూడలిలో కూట మి నాయకులు చెన్నంశెట్టి వెంకట రమణ, రామాంజులు తోట రవీంద్ర రాచరా యుడు ఆధ్వర్యంలో కూడలిలో ఘనంగా నిర్వ హిం చారు. అనంతరం బిజెపి నాయకులతో కలిసి రామా జగదీష్ స్వామి స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనారోగ్యంతో మంగమ్మ మృతి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మద్దిరేవుల గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ అత్త ఈడిగపల్లికు చెందిన మాజీ ఉప సర్పంచ్ తుమ్మల వెంకటరమణ (దళపతి) భార్య తుమ్మల మంగమ్మ (రిటైర్డ్ టీచర్) (85) ఆదివారం ఉదయం అనారోగ్యం తో మృతి చెందారు. స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకున్న వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మద్దిరే వుల సురేంద్రనాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాజులు మంగమ్మ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. వీరితో పాటు రవిరెడ్డి, గంగయ్య, రాఘవ రెడ్డి, చిన్న వెంకటరమణ, వెంకట్రామి రెడ్డి, దిలీప్ రాజు, సుబ్బయ, రమణ, సుబ్బారాయుడు, శ్రీనివాసులు కూడా మంగమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర- అట్లూరు: ఆదివారం అనకాపల్లిలో జరిగిన ఆర్య వైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండే రాకేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆర్యవైశ్య సమస్యల గురించి చర్చిం చడం జరిగిందనిరాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్.పరిటాల వెంకట సుబ్బయ్య తెలి పారు. అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యను నూతనంగా ఎన్నికైన అనకాపల్లి కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

నారా లోకేష్‌తోనే టీడీపీకి భవిష్యతు



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభి వృద్ధి ఐటి కమ్యూనికేషన్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఉప ముఖ్యమంత్రిగా నియామిస్తెనే తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఉంటుందని రాజంపేట టిడిపి పార్ల మెంట్ ఉపాధ్యక్షులు పులేల రమేష్ బాబు పేర్కొన్నారు. ఆదివా రం టిడిపి కార్యాలయంలో పాత్రికే యుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సంద ర్భంగా రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి లోకేష్ అన్నే దిక్కు అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వృద్ధాప్యంలో పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచు కుని లోకేష్ బాబు తోనే పటిష్ట పునాదులు వేయా లని కోరారు. చంద్రబాబుకు చెప్పెటంత వాళ్లం కాదు, కానీ కార్యకర్తల్లో రగులుతున్న ఉద్వేగం ఆవేదన అవిధంగా ఉందన్నారు.లోకేష్ ద్వారానే టీడీపీ పునాదులు బలపడతా యన్నారు. లోకేష్ కు ఉప ముఖ్య మంత్రి పదవి కల్పిం చక పోతే పార్టీకి తీరని నష్టం జరుగుతుం దన్నారు. వైసిపి నుంచి వచ్చిన వారితో సమానంగా లోకేష్ బాబు కు మంత్రి పదవితో సరిపెట్ట డం సరైంది కాదన్నారు. పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని లోకేష్ బాబుకు ఉప ముఖ్యమంత్రి పదవిలో నియమించాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నా రన్నారు.లోకేష్ పార్టీ కోసం, కార్యకర్తల కోసం, నాయకు ల కోసం పడుతున్న కష్టానికి తగ్గ ఫలితం దక్కాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పం దించి పార్టీ కార్యకర్తల డిమాండ్‌ను దృష్టి లో ఉంచుకుని లోకేష్ బాబు ను ఉప ముఖ్య మంత్రిగా నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమా వేశంలో పల్లె క్లస్టర్ రెడ్డెయ్య నాయుడు, ఆర్టీసీ కో డైరెక్టర్ నవీన్, ఉపాధ్యక్షుడు తెనేపల్లి చిన్న, చంద్రమౌళి, మధుసూదన్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- రూ.80 లక్షలతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు అధిక నిధులు ఖర్చు చేస్తూ రోడ్లు అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామం, దుల్లవారిపల్లె రోడ్డు నందు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, వేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు, బ్రిడ్జి నిర్మాణాలకు అధిక నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి చేయడం జరుగు తుం దన్నారు. రాబోయే రోజులలో రాయ చోటి నియోజకవర్గంలోని రాయ చోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ వాడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపం కనిపిస్తే సహించేది లేదన్నారు.

ప్రజాసేవే మానవత లక్ష్యం

150 మందికి ఉచిత వైద్యం మందుల పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె : మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 150 మందికి పైగా ఉచిత వైద్యం పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు మానవతా సమస్త చైర్మన్ మిన్నంరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే మానవతా సమస్థ లక్ష్యమని మానవతా సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరగా ఉంటున్నామని నిరుపేద ప్రజలే లక్ష్యంగా సమస్త సభ్యులు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలకు చేరువుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వైద్య రంగంలో అనుభవజ్ఞులైన వైద్యులు తిరుపతి వినూత్న ప్రసాద్ న్యూరో అండ్ స్పైన్ సెంటర్ సహకారంతో కీర్తిశేషులు కేతిరెడ్డి వెంకటరామ్ రెడ్డి రిటైర్డ్ తెలుగు పండిట్ ఏడవ వర్ధంతి సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లె నందు ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పైన రోగులు రావడం జరిగింది. అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కడప నుంచి విచ్చేసిన సీనియర్ దంత వైద్య నిపుణులు ఆర్ శ్రీధర్ రెడ్డితోపాటు తిరుపతి వినూత్న న్యూరో అండ్ స్పైన్ సెంటర్ వైద్యులు డాక్టర్ వినూత్న ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రెడ్డి, రాయవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత,మానవతా సంస్థ చైర్మన్ మిన్నంరెడ్డి గంగిరెడ్డి,అధ్యక్షులు మహబూబ్ బాషా,సెక్రటరీ హరికుమార్, డైరెక్టర్లు రవీంద్రనాథ్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ, సుబ్రహ్మణ్యం, అమ్మనాయక్, శంకర్ నాయక్, సూరి,మానవతా సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల భారత రాజ్యాం గం పట్ల చేసిన వ్యాఖ్యల నేపధ్యంలో సీపీఐ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నిరసనకు పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని ప్రయత్నం చేయడంతో కొండాపురం ఎస్ఐ విద్యాసాగర్ సీపీఐ మండల కన్వీనర్ మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతు సంఘం నాయకులు జయంతులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరని వారు పేర్కొన్నారు.

..సమస్యల వలయం

(మొదటి పేజీ తరువాయి) అక్కడ నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ సమస్య జఠిలం గా మారింది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో పాదా చారులు రోడ్డు దాటేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. పట్టణవా సుల సమస్యలపై పలువురు అభివృద్ధి కాముకులు పురపాలిక ఆర్డీ, ముఖ్య కార్యదర్శి, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయించాలని యోచిస్తున్నట్లు సమాచారం.

బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు బిల్లు పార్లమెంట్లో పాస్ అయ్యేంత వరకు ఉద్యమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. చౌడం జొల్లు కొండయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిడిగించల చంద్రమౌళి, రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రారామంజనేయులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీలు 60 శాతం మంది ఉన్నారు అని తెలిపారు. ప్రధాన రాజకీయ పార్టీలలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు.మన దేశం ప్రజాస్వామ్య దేశం అని అంబేద్కర్ చూపిన బాట ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని రాజువయి నీ సామాజిక వర్గాలను కాపాడుకుంటావో లేక ఓటు ను అమ్ముకొని బానిస అవుతావో, నువ్వే తెలుసుకోవాలని అన్నారని తెలిపారు.ఓటు అనే ఆయుధాన్ని అగ్రవర్ణాలకు అమ్ముకుని బానిస అవుతా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో 2 శాతం ఉన్న కులాలు ముఖ్యమంత్రులు అవుతవున్నారు. జనాభా లో 5 శాతం ఉన్న రెడ్లు 12 సార్లు ముఖ్యమంత్రులు కాగలిగారు. 3 శాతం ఉన్న కమ్మ సామాజిక వర్గాలు 6 సార్లు ముఖ్యమంత్రులు కాగలిగారు. 1 శాతం ఉన్న వైశ్యులు ఒకసారి ముఖ్యమంత్రి కాగలిగారు కానీ రాష్ట్ర జనాభా లో 60 శాతం ఉన్న బీసీ లు ఒక్క సారి కూడా ముఖ్యమంత్రి కలేక పోయారంటే ఇది ఎంత దౌర్భాగ్యం అని బీసీ కులాలకు ఎంత అన్యాయం జరుగుతుందో ప్రతి ఒక్కరూ గమనించాలి అని అన్నారు.ఈ అగ్రకుల పార్టీలు బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలు గా చూస్తున్నాయి అని తెలిపారు. బీసీ లు ఎక్కడ అభివృద్ధి చెందారంటే ఓటు విలువ ను 200 రూపాయల నుండి 3000 వేల రూపాయలకు పెంచుకోగలిగారు. అంబేద్కర్ చలువ తో ఎస్సీ లు 12 శాతం, ఎస్టిలు 7 శాతం రిజర్వేషన్ల తో ఆదివాసీయులైన కొండ చెంచులు, అడవి చెంచులు, కోయలు, గుత్తి కోయలు, కొండ రెడ్లు, అడవి రెడ్లు ఎరుకల యానాదులు చట్ట సభలలో అడుగు పెట్టి వారి సామాజిక వర్గ సమస్యలను ప్రస్తావించగలుతాఉన్నాయి అని సగర్వంగా తెలిపారు. బీసీ కులాల్లో నేత పని చేసే నేతన్న రెక్కలు ముక్కలు చేసుకుని లక్షలు సంపాదించలేదు అని అన్నారు.కుమ్మరి ఎన్ని కుండలు చేస్తే లక్షలు వస్తాయన్నారు.అక్రమ సంపాదన తో బీసీ లకు ఎరవేసి బానిసలుగా మార్చుకుంటు, బానిస బ్రతుకులకు అలవాటు పడిన బీసీ లు తన రాజకీయ బలాన్ని మర్చిపోతున్నారు. అగ్రవర్ణాలు (రెడ్డి, కమ్మ) కులాలు పాలించడమే వారి వృత్తిగా చెప్పుకుంటున్నారు,వారు పరిపాలన పై గురి పెట్టారు,బీసీ లు ఉచిత పతకాలకు ఆశపడి రాజకీయ చైతన్యాన్ని కోల్పోతున్నారు. బీసీ నాయకులందరూ చైతన్యవంతులు కావాలి,బావి తరాలను బానిసలుగా మార్చకుండా రాజ్యాధికారం వైపు నడిపించాలి అని అన్నారు.రాష్ట్రము లో బీసీ కుల జన గణన జరగాలన్నారు.బీసీ రక్షణ చట్టం అమలు అయ్యేలా చూడాలి,మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళకు సబ్ కోటా ఇవ్వాలి,ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.అని ప్రధాన డిమాండ్ల తో ఉద్యమాలు సాగాలన్నారు. జమ్మలమడుగు తొలి శాసనసభ్యులు కుండా రామయ్యను ఆదర్శంగా తీసుకుని రాబోయే ఎన్నికల్లో బీసీ లు చైతన్య వంతులై పోగొట్టుకున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు వేలాదిమంది బీసీ లు పాల్గొన్నారు.

.. పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి) మంచినీటి సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.కావున మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు వెలిగల్లు జలాశయం నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి,రామాపురం, సంబేపల్లి,చిన్నమండెం, రాయచోటి రూరల్ మండలాలలోని 700 పైబడి పల్లెలకు రూ. 240 కోట్లతో తగిన ప్రతిపాదనలు పంపామని, మరియు రూ.270 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణాలకు కూడా ప్రతిపాదనలు పంపామని ఆయన పేర్కొన్నారు.త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయచోటి నియోజక వర్గంలో పర్యటించనున్నారని అప్పుడు ఈ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి దగర ఆమోదం పొందేటట్లు చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి మాజీ సర్పంచులు భద్రప నాయుడు, మహమ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు, మహమ్మద్ రఫీ, మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్కయ్య టిడిపి నాయకులు వీర రాఘవులు, ప్రభాకర్ రెడ్డి, మీటే నాయక్, దేరంగుల సాయికుమార్, వెంకట శివారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, నాగేశ్వర, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు,పాల్గొన్నారు.

పిచ్చికుక్క వీరంగం

(మొదటి పేజీ తరువాయి) గుత్తికొండ త్యాగరాజుకు విన్నవించారు. సకాలంలో స్పందించిన త్యాగరాజు బాధితులను హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి రప్పించారు. ఇక్కడ వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడి బాధితులందరికీ వ్యాక్సిన్ వేయించారు. అడివినాయుని చెరువుపల్లె కు చెందిన వృద్ధుడు వెంకటప్ప పై పిచ్చి కుక్కదాడి తీవ్రస్థాయిలో ఉండడం తో ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ చాలా అత్యవసర మైన కుక్క కాటు ఇంజక్షన్లు అన్ని పిహెచ్ సి లల్లో అందు బాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని 15 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్క కాటు ఇంజెక్షన్లు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి లో అత్యవసర ఇంజక్షన్లు ఉండేలా చూసు కోవాలన్నారు. బాధితులందరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

సిఎం చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా స్టాల్ ఏర్పాటు చేసిన డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది దగ్గరకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీ సేవలు గురించి చెప్పండి అని అడగగా సార్వ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాలో 1400 పాఠశాలల్లో పరిశుభ్రత,వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నామని, 1400 మంది టీచర్ లకు పరిశుభ్రత మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.వారు విద్యార్థులతో ప్రతిరోజూ పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ ఉంటారు అని తెలియజేశారు. ప్రతి ఒక్క స్కూల్ కు సబ్బులు, హైజీన్ సంబధిత వస్తువులను ఉచితంగా అందజేస్తున్నం అని, అదే

విధంగా కడప జిల్లాలో ఖాజీపేట,మైదుకూరు, చాపాడు,పులివెందుల మండలాల లోని 100 ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉంటామని, సభ నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 25,000 రూపాయలు విలువచేసే హైజీన్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేయాలని ముఖ్యమంత్రి అభినందించారు.ముఖ్యమంత్రి కి హైజీన్ కిట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, డిబిఎస్ఐ పల్నాడు మేనేజర్ లక్ష్మి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భవాని,విద్యార్థులు పాల్గొన్నారు.

మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు హామీ

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మైదుకూరు, మైదుకూరు నియోజకవర్గం లోని మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సౌకర్యం పారిశుద్ధ్యం పై సిసి రోడ్లకు, నిధులు కేటాయిస్తున్నామన్నారు 90 కోట్ల రూపాయ లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పర్యటనలో భాగంగా మైదుకూరు అభివృద్ధి కోసం స్థానిక శాసనసభ్యులు పుట్టాసుధాకర్ యాదవ్ ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు మున్సిపాలిటీ, అభివృద్ధి రోడ్లకు ఇంటింటికి మంచినీటి కొళాయి కొరకు నిధులు కేటా యించారు. మైదుకూరు శాసనసభ్యులుగా బిసి జాబితాలో ఉన్న నాయకున్ని నియోజక వర్గ ప్రజలు ఆయనను అభినందించి అందరు గెలిపించడంతో ఆయనను నియోజ కవర్గ అభివృద్ధి పైన ఆయనకు ఆసక్తి ఉందని నియోజకవర్గ సమస్యలు తమ దృష్టికి తెచ్చారని సమస్యలను పరిష్కరిం చేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రస్తుతం రాష్ట్రం లో నిధులు కొరత ఉందని ప్రస్తుతానికి కొంత నిధులను మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కొంత నిధులు కేటాయించామన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు వీధి రోడ్లు డ్రైనేజ్ కాలువలు ద్వారా అభివృద్ధి చెందాలని రాజోలు ప్రాజెక్టు పూర్తి చేసి బ్రహ్మ సాగర్ కు నీరు అందించి ప్రతి రైతులకు సాగునీటి పంటలు రైతు ఆనందంగా ఉండాలని ఆయ న లక్ష్యం. ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు పట్టణం ప్రాంతంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయింపు, పక్కా గృహాలు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం పక్కా గృహాలు ప్రతి మహిళకు ఉచిత గ్యాస్ ఇంటింటికి నీటి కొళాయిని అందించాలని ప్రభుత్వ లక్ష్యం ముందుకు పోతున్నామని ప్రతి ఇంటిని శుభ్రపరిచేందుకు మన ఆత్మ శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలు శు భ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని గతంలో టిడిపి ప్రభుత్వం మహి ళా ఆత్మగౌరవం కాపాడాలనే ఇంటిం టికి మరుగుదొడ్లు నియమించిన ఘనత టిడిపి దేనిని మళ్లీ అదే పద్ధతిలో స్వర్ణాంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా ప్రతి కార్యకర్త ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

... 24గంటల్లోనే కార్యరూపం

(మొదటి పేజీ తరువాయి) బట్టి వెంటనే వారి కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల లోపే అర్జీదారుల కుటుంబానికి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తో కలిసి విష్ణు వందన నివాసానికి వెళ్లారు. ఆ కుటుం బానికి సంబంధించి మొత్తం 6 వినతులు అందగా రెండింటిని వెంటనే తీరుస్తూ మిగతా వాటికి సంబంధిం చి వారి అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు, షరతులకు లోబడి వారు కోరిన సహాయ సహకారాలు అందిస్తా మని తెలిపారు.వి.సుబ్బారాయుడుకు డిఆర్డీఏ ద్వారా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తూ అనుమతి పత్రాన్ని అందించడం జరిగింది.రెండు కాళ్ళు పనిచేయని లక్ష్మీదేవికి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం నుండి వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.ఉపాధి కోసం వెల్డింగ్ మిషన్ కోసం ఆర్థిక సాయం కోరిన సుబ్బారాయుడుకు పరిశ్ర మల శాఖ, మెప్మా ద్వారా ఆర్థిక సాయం అందించే దుకు వారి నుండి కొటేషన్ కూడా తీసుకోవడం జరిగింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విష్ణు వందనకు నైపుణ్యాలను పరిశీలించి డిఆర్డీఏ శాఖలో ఔట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.జీవనోపాధి మెరుగు కోసం టాక్సీ వాహనం (ఎత్రిగా) కొనుగోలు చేసేందుకు వి.నాగేంద్ర బాబుకు ఆర్థిక సాయం అందించేందుకు బీసీ కార్పోరేష న్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. బి.టెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న నీరజ్ చందుకు అర్హత ప్రమాణాలను బట్టి జాబ్ మేళా సమయంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగ అవకాశాన్ని కల్పిం చాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందించిన వెంటనే ఆయన ఇచ్చిన హామీల మేరకు 24 గంటల్లోపే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా అధికారులు తమ ఇంటికొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు తీసుకో వడం అభినందనీయం అని విష్ణు వందన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ) విధానం అర్జీదారుల్లో ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డిలు, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు సరే! కడప ఉక్కు సంగతేమిటి?

లోకేష్‌కు పదవి ఇవ్వాలనే నాయకులు కడప ఉక్కును అడగలేరా- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విశాఖ ఉక్కు సంగతి సరే. మరి కడప ఉక్కు సంగతేమిటనీ రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. మంత్రి లోకేష్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని జిల్లా ఎమ్మెల్యేలు, కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు కానీ సొంత జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా నాయకులు ఎందుకు డిమాండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఆదివారం కడపలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టంలో 13 వ షెడ్యూలు ప్రకారం విభజన జరిగిన 6 నెలల లోపల సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా వుంది. 10 సంవత్సరాలు అయినా అతీగతీ లేదు.జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు కావలసిన అన్ని హంగులూ వున్నాయి. జిల్లాలో సి.కే. దిన్నె, జమ్మలమడుగు, మైలవరం, తదితర అనేక మండలాల్లో కావలసినంత భూమి వుంది. నీటికి సంబంధించి గండికోట, మైలవరం, బ్రహ్మ సాగర్, సోమశిల జలాశయాలు వున్నాయి. విద్యుత్కు సంబంధించి ఆర్.టి.పి.పి వుంది. రవాణాకు సంబంధించి రోడ్లు,రైలు, విమాన, జల రవాణా సౌకర్యాలు ఉన్నాయి. ముడి సరుకులకు సంబంధించి సున్నపు రాయి, డోలమైట్ వున్నాయి. హేమటైట్, మాగ్నటైట్‌కు సంబంధించి జిల్లా లో కొంత, సమీపం లోని అనంతపురం, బళ్ళారి, ప్రకాశం జిల్లాలలో కావలసినంత వుంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని వుంది అన్నట్లుంది కడప జిల్లా నిరుద్యోగుల పరిస్థితి అని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మోసగారితనం, ప్రాంతీయ పార్టీల చేతగానితనం దీనికి కారణం అన్నారు. 2018 లో ఎన్నికలకు ముందు మైలవరం మండలం,కంబాల దిన్నే గ్రామం వద్ద రాయల సీమ స్టీల్స్ లిమిటెడ్ పేరుతో ఆనాడు ముఖ్య మంత్రి హోదాలో చంద్ర బాబు ఉక్కు కర్మాగారానికి శంఖు స్థాపన చేశారు 3,892 ఎకరాలు కేటాయించారు. కానీ పైసా పనికూడా జరగలేదు.మళ్ళీ అధికారంలోకి వచ్చి 7 నెలలయింది. ఉక్కు ఊసే లేదు. కడప జిల్లా అంటే అంత చులకనా భావమా? నిర్లక్ష్యమా? అని తులసి రెడ్డి ప్రశ్నించారు. ఇలాగే ప్రవర్తిస్తే రాబోవు ఎన్నికల్లో టిడిపి కూటమికి జిల్లాలో ఒక సీటు కూడా రాదని తులసి రెడ్డి హెచ్చరించారు.

స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కాదు.. మురికి ఆంధ్రప్రదేశ్ అయింది: మాటల్లో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, ఆచరణలో మురికి ఆంధ్ర ప్రదేశ్ అన్నట్లు తయారయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఒక వైపు ప్రజలపై భారం మోపుతూ అప్పులు చేస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.

ఏ గ్రామం, పట్టణం చూసినా పారిశుధ్యం అధ్వాన్నంగా వుంది.మురికి నీరు రోడ్ల మీద పొంగి పొర్లుతున్నాయి. పందుల,దోమల స్వైర విహారం. డెంగు, మలేరియా, కలరా తదితర అంటువ్యాధులు ప్రభులుతున్నాయ్. ప్రతి గ్రామం లో సంపద కేంద్రాలు మూలనపడి దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. ఒక వైపు ప్రజలపై భారం మోపుతూ,అప్పులు చేస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేస్తామని చెప్పడం విడ్డూరం. కేవలం 7 నెలల కాలంలోనే రు.59,000 కోట్లు అప్పు చేసిందని ఇప్పటికైన పిట్టల దొర డైలాగులు మానుకొని వాస్తవాలు చెప్పాలని ఆయన వెల్లడించారు. జిల్లా నాయకులు కడప జిల్లా ఉక్కు తమ హక్కుగా భావించి పోరాటం సాధించైనా రాయలసీమ అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కడప సమన్వయ కర్త బండి జకరయ్య, నాయకులు సత్తార్, ప్రసాద్ గౌడ్, రఫీక్, శ్యామలమ్మ, నాగరత్నం, మైనుద్దీన్, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగ రాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసిన స్థలాలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర- మదనపల్లె : కబ్జా చేసిన స్థలాలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిటియం పంచాయతీ నల్లగుండ్లపల్లి వాసులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూసిటిఎం గ్రామస్తులు చిట్లాకుప్ప వేసుకోవడానికి గతంలో ప్రభుత్వం సర్వే నెంబర్ 354 లో 1.80 సెంట్లు భూమిని కేటాయించిందన్నారు. ఈ భూమిని స్థానిక సిటీఎం గ్రామంలో ఉన్న ఎంపీపీ వెలుగు రెడ్డమ్మ, భర్త వెలుగు చంద్ర, సర్పంచ్ ఆనంద్ పార్థసారథి లు ఆక్రమించుకొని అమ్ము కున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జా చేసిన స్థలాలన్నీ ప్రభుత్వ స్వాధీనం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. చిట్లా కుప్పకు కేటాయించిన స్థలాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామంలో సంక్రాంతి పండగ చేసుకునేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కృష్ణమూర్తి, వెంకటరమణ, నాగేంద్ర, నాగరాజ, రఘు, రెడ్డిలీల తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో ఘనంగా వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పీలేరు: వేమన పద్యాలు సమాజ అభివృద్ధికి సోపానాలని జలకనూరు మురళీధర్ రాజు పేర్కొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో వేమన జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేమన జయంతి మొదటగా జలకనూరి మురళీధర్ రాజు వేమన చిత్రపటానికి పూలమాలను వేసి ఆయనను గురించి కీర్తించారు. వేమన రాయలసీమ వాసి యని ఆయన తన పద్యాలలో సమాజానికి నీతిని అందించాలని ఆయన పద్యాలు ప్రజలు విద్యార్థి దశ నుండి నేర్చుకోవడం వలన మానవ మనుగడకు దోహదపడుతున్నాయని ,ప్రతి పద్యములోనూ చక్కని నీతి కలిగి ఉందని అలాంటి నీతిని సమాజానికి పంచారన్నారు. నాటి సి పి బ్రౌన్ వేమన పద్యాలను విని తనకు అర్థమయ్యే విధంగా తెలుగు భాషను ప్రత్యేకంగా నేర్చుకొని ఆ పద్యాలను సేకరించి,తన దేశ భాషలో అనువదించి పాఠాలుగా అందించారన్నారు.సిఆర్పిలు నాగరాజ, మాధవి, ఉపాధ్యాయులు క్రిష్ణమూర్తి, వెంకట్రటణ,తెలుగు ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,జయచంద్రారెడ్డీ, గంగయ్య, ఏ.అశోక్ కుమార్, తెలుగు భాష పండితులు, కార్యాలయ సిబ్బంది శైలజ పాల్గొన్నారు.

కర్ణాటక రోడ్డు ప్రమాదంలో రామసముద్రం వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామసముద్రం : కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రామసముద్రం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని ఎలకపల్లి పంచాయతీ కురప్పల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి (60) సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా శ్రీనివాసపురం తాలూకా లక్ష్మీపురం వెళ్ళాడు. తిరిగి వస్తుండగా లక్ష్మీపురం క్రాస్ లో ప్రైవేట్ వాహనం ఢీకొని సంఘటనా స్థలంలోని మృతి చెందాడు మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు శ్రీనివాసపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రాచమల్లు కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే, వైసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆయన భార్య రాచమల్లు రమాదేవి, కుమార్తెలు కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలి :సీఎం స్పందించాలి

విశాలాంధ్ర - పీలేరు: జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర (డి.పి.సి.జి.ఎల్.ఏ) అధ్యక్షులు డాక్టర్ గురవయ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవరకొండ మురళీధర్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయుటకు మన విజనరీ సీఎం 1998లో ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయు అర్హత గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి జూనియర్ లెక్చరర్స్‌గా నియమించారు.అప్పటినుండి ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తూ రెగ్యులరైజ్ అయి ప్రొబేషన్ డిక్లేర్ చేయబడి అధ్యాపకులు జీవో నెంబర్ 302 ద్వారా ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన ప్రిన్సిపాల్ గాను, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు గాను ప్రమోషన్ పొందుతూ ఉన్నారు. 2005, 2008, 2011 ,2013, 2018 సంవత్సరాలలో ఈ విధంగా ప్రమోషన్ పొందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ గాను, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారులుగాను, జిల్లా వృత్తి విద్యా అధికారులుగాను, రీజనల్ జాయిన్ డైరెక్టర్లుగాను, బోర్డులో వివిధ పదవులలో పనిచేస్తున్నారు. కొంతమంది ఆ పదవులలో పదవి విరమణ కూడా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో 2019 నుండి 2024 వరకు ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వలేదు.కానీ హడావుడిగా ఎలక్షన్ కోడ్ వచ్చిన ముందు రోజు అన గా మార్చి 15న డిపిసి అధ్యాపకులను పక్కనపెట్టి సర్వీస్ రూల్స్ తుంగలో తొక్కి, 302 జీవోను అతిక్ర మించి ఎటువంటి నోటిఫి కేషన్ లేకుండా,సీనియారిటీ లిస్టును బయట పెట్టకుండా, అభ్య ర్థుల సర్వీస్ వెరిఫికేషన్ చేయకుండా ,అనర్హులైన వారికి మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వారికి 197 మందికి మార్చ్ 15న అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చారు. జీవో నెంబర్ 302 కు సంబం ధించి సీనియార్టీ లిస్టుపై ఎటువంటి కేసులు లేకున్నా నిర్లక్ష్యం చేసి ఒకే వర్గానికి ప్రమోషన్లు కట్టిపెట్టారు. ఎల క్షన్ కోడ్ రావడంతో ప్రమోషన్లు కోర్టు లో కొట్టివేసిన లెక్క చేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగించారు. ప్రమోషన్ ప్యానెల్ ఇయర్ 31ఆగష్టున ముగిసినప్పటికి డిసెంబర్ నెలలో 38 మంది జూనియర్స్‌కు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి కల్పించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పెద్దలకు, నాయకులకు,అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, న్యాయం చేయమని కోరినా అధికారులు లెక్కచేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగిస్తూనే ఉన్నారు.25 ఏళ్లు సర్వీస్ కలిగి ,పదవీ విరమణకు దగ్గరగా ఉన్న అధ్యాపకుల ఆందోళనను గుర్తించక తీవ్ర వ్యాకులతకు గురిచేస్తున్నారు.ఈ అన్యాయాన్ని సరిదిద్ది, అక్రమ ప్రమోషన్లను రద్దుచేసి మాకు న్యాయం చేయాలని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి డిపిసి జిజేఎల్ఏ అధ్యాపక బృందం మౌన సత్యాగ్రహ దీక్ష చేపడుతుంది. కేవలం ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సత్వరం డిపిసి అధ్యాపకులకు న్యాయం జరుగుటకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుటకు విజయవాడలో ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయం ఎదుట 22 న డీపీసీ అధ్యాపకులు ఒకరోజు సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టడం జరుగుతుంది. న్యాయాన్ని అర్థిస్తూ అన్ని వర్గాల మద్దతు కోరుతోందని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గురవయ్య,రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవరకొండ మురళీధర్ పేర్కొన్నారు.

అందరి ఆత్మబంధువు తులసిరెడ్డి :డాక్టర్ వైవి స్వరూప్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అందరి ఆత్మబంధువు స్వర్గీయ లేబాక తులసిరెడ్డి అని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ వైవి స్వరూప్‌కుమార్ రెడ్డి కొనిఆడారు. స్వర్గీయ లేబాక తులసిరెడ్డి సంస్మరణ సభ జార్జీ కారోనేషన్ క్లబ్‌లో జరిగింది. ఈ సంస్మరణ సభకు పెద్దఎత్తున మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ వైవి స్వరూప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తులసిరెడ్డి తన కోసం ఏది అడిగేవాడు కాదని కేవలం స్నేహితులు, మిత్రులు ఉన్నతాభివృద్ధి కోసం పాటుపడేవాడన్నారు. జార్జీ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ తులసిరెడ్డి స్నేహితులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం ఎంతో గర్వించదగ్గ విశయం అన్నారు. అనంతపురం జడ్పీ సీఈఓ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ ప్రతిఫలం ఆశించని వ్యక్తి తులసిరెడ్డి అన్నారు. లెక్చరర్ నాగూర్ మాట్లాడుతూ ఎంతో మంది పేద విధ్యార్థుల విధ్యాభివృద్ధికి కృషి చేసిన మహెూన్నత వ్యక్తి తులసిరెడ్డి అన్నారు. అడ్వకేట్ అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ తనకు పరిచయం ఏర్పడినప్పటి నుండి ఎంతో హుందాగా అందరిలో కలిసిమెలిసి ఉండడమే కాకుండా జార్జి క్లబ్ ఎన్నికలలో తనదైన పాత్ర పోషించేవాడని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ వెంకట శివారెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మంచి స్నేహితుడిని కోల్పోయాం అన్నారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోరుతూ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నరాల రామిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ తులసీరెడ్డి అందరికి సహాయపడే గుణం అన్నారు. అనంతపురం ఎస్‌కే యూనివర్సిటీలో ఎంతో మందికి కళాశాలలో సీట్లు ఇప్పించడమే కాకుండా అలా చదువుకున్న వారు ఎంతో గొప్ప స్థితిలో ఉన్నారన్నారు. అలాంటి మంచి మనిషి సంస్మరణ సభ ఇంత గొప్పగా నిర్వహించడం వారి మిత్రులు చేస్తున్న గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గంగిరెడ్డి, డా.నరసింహారెడ్డి, రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పెద్దఎత్తున స్నేహితులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్గీకరణపై ఈనెల 20న మదనపల్లె కు రానున్న ఏకసభ్య కమిటీ

విశాలాంధ్ర- మదనపల్లె :షెడ్యూల్ కులాల (ఎస్సీ) వర్గీకరణ పై వినతుల స్వీకరణకు ఈనెల 20న రాజీవ్ రంజన్ మిశ్రా తో కూడిన ఏకసభ్య కమిటీ మదనపల్లెకు విచ్చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏకసభ్య కమిటీ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి సోమవారం వస్తుందని, ఈ సందర్భంగా, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ పై ప్రజలు మరియు వివిధ సంఘాల నుంచి వినతులను ఆ కమిటీ స్వీకరిస్తుందని తెలిపారు. ఈనెల 20న ఉదయం అనంతపురం లోని కార్యక్రమాలను ముగించుకొని సాయంత్రం 6 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తారన్నారు.

సమాజాన్ని మేల్కొల్పిన యోగి వేమన నీతి పద్యాలు

విశాలాంధ్ర-మదనపల్లె:సమాజాన్ని మేల్కొల్పడంలో యోగి వేమన నీతి పద్యాలు ఎంతో దోహదపడ్డాయని రెడ్డి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన జయంతి ఉత్సవాలను ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డులోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగి వేమన తన నీతి పద్యాలతో సమాజంలో చైతన్యం కల్గించారన్నారు. సమాజం హితం వేమన చూపిన దారిలో అందరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, అడ్వకేట్ శేషారెడ్డి, కమిటీ సభ్యులు తట్టి శ్రీనివాసులు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, సుబ్బారెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, జయనారాయణ రెడ్డి, జయ చంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రంగారెడ్డి, రామలింగారెడ్డి, సురేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని చౌటిపల్లి గ్రామానికి చెందిన చాకలి సుబ్బరాయుడు(51) కొండాపురం మండలం కె.వెంకటా పురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కొండాపురం నుండి తాడిపత్రి వైపు వెళ్తుండగా కె.వెంకటాపురం గ్రామ సమీపాన కడప వైపు నుండి తాడి పత్రి వైపు వెళ్తున్న కారు వెనుక నుండి బలంగా ఢీ కొట్టడంతో మృతి చెందాడు. జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ హృషికేష్ రెడ్డి తెలిపారు.

ఎజిపిగా న్యాయవాది మంకు చిట్టిబాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎజిపిగా న్యాయవాది మంకు చిట్టిబాబును నియమించినట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ నుండి ఉత్తర్వులు వచ్చాయని రైల్వేకోడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సింగమాల నరసింహారావు పాత్రికేయులకు తెలిపారు. జూనియర్ సివిల్ కోర్టుకు పరిధిలోని ప్రభుత్వ శాఖలకు చెందిన అన్ని కేసులను సమగ్రంగా విచారిస్తారన్నారు. ఎజీపీగా న్యాయవాది మంకు చిట్టిబాబు నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సింగమాల నరసింహారావుతో పాటు స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మేడా విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- నందలూరు : గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మారుమూల గ్రామం అయిన చింతలకుంట సిమెంట్ రోడ్డుకు భూమి పూజ చేసి, టెంకాయ కొట్టి, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, అంజి, వెంకటసుబ్బయ్య, మల్లికార్జున్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-గాలివీడు : టీడీపీ కార్యకర్త మురుగు నాగేశ్వర్ నాయుడును రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు పరామర్శించారు. ఆదివారం ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లిలో పర్యటించిన ఆయన ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్త నాగేశ్వర నాయుడు నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా పూర్తి స్థాయి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ప్రభాకర్ నాయుడు,రామాంజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో పోర్టబుల్ థర్మోఎలెక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థ విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్) లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనంత రామన్ ఎల్, డాక్టర్ డి. అరుణ్ కుమార్ మార్గదర్శకత్వంలో తక్కువ ఖర్చుతో కూడిన పోర్టబుల్ థర్మోఎలెక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థను విజయవంతంగా రూపొందించి అభివృద్ధి చేశారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూల శీతలీకరణ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడం ఈ వినూత్న ప్రాజెక్ట్ ను తయారీచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఎ.ధనుష్, బి. రాజ్ కుమార్‌నాయక్, బి. సూర్యనారాయణ, ఎ. వెంకట సుబ్బయ్య, సి. సోలమన్ రాజ్‌లతో కూడిన విద్యార్థుల బృందం, కాంపాక్ట్, శక్తి-సమర్థవంతమైన శీతలీకరణ వ్యవస్థను రూపొందించ డానికి పెల్టియర్ ప్రభావాన్ని ఉపయోగించారన్నారు. పెల్టియర్ ప్రభావం రెండు అసమాన కండక్టర్ల ద్వారా విద్యుత్ ప్రవాహాన్ని పంపడం, దీని ద్వారా ఉష్ణోగ్రత వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని, తక్కువ-ధర, నమ్మదగిన శీతలీకరణ అవసరమయ్యే అనువర్తనాలకు ఆదర్శవంతమైన పరిష్కారంగా మారుతుంది అని అన్నారు. ఈ వినూత్న వ్యవస్థ 2.3 సెలీసియస్, 10 సెలీసియస్ మధ్య నిర్దిష్ట ఉష్ణోగ్రతను నిర్వహించగలదన్నారు. ఉష్ణ తిరస్కరణ రేటుతో, 3 గంటల్లోపు శీతలీకరణను సాధిస్తుంది. కనీసం 3 నిమిషాల పాటు ఉష్ణోగ్రతను నిలుపుకుంటుంది అని అన్నారు. ఆహార సంరక్షణ, వ్యాక్సిన్ నిల్వ, వైద్య సేవలు, ఎలక్ట్రానిక్ పరికరాల శీతలీకరణ వంటి రంగాలలో శీతలీకరణ కోసం పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు ప్రతిస్పందనగా ఈ ప్రాజెక్ట్ ను తయారీచేసినట్లు విద్యార్థులు తెలిపారు. సాంప్రదాయ శీతలీకరణ వ్యవస్థలు కార్బన్ డయాక్సైడ్, ఉద్గారాలకు గణనీయంగా దోహదం చేస్తాయిఅని, ఇది వాతావరణ మార్పు మరియు గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తుందన్నారు. ఈ థర్మోఎలెక్ట్రిక్ శీతలీకరణ వ్యవస్థ వ్యర్థ శక్తిని ఉపయోగించదగిన శీతలీకరణగా మార్చడం ద్వారా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది, దీర్ఘకాలిక విశ్వసనీయత, కనీస నిర్వహణను అందిస్తుందన్నారు. తయారుచేసిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

సామ్యవాద ప్రజాకవి వేమన : వీసీకే నేతల నివాళి

విశాలాంధ్ర- మదనపల్లె : తన పద్యాలతో సామ్యవాద సిద్ధాంతాన్ని ఎలిగెత్తి చాటిన సామ్యవాద ప్రజాకవి యోగి వేమన అని ఆయన జయంతి వేడుకల్లో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ కొనియాడారు. ఆదివారం స్థానిక బాస్ కార్యాలయంలో వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా యోగి వేమన జయంతి వేడుకలు నిర్వహించాయి. ఈసందర్భంగా బాస్, వీసీకే నాయకులు వేమన చిత్రపటానికి పుష్పములు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ తోపాటు బాస్ గౌరవాధ్యక్షుడు ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, యువ పారిశ్రామిక వేత్త మెండెం శ్రీనివాస్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బాస్, వీసీకే నాయకులు చాట్ల బయన్న, పెద్దపాలెం రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు జనార్దన్, బురుజు చంద్ర, నరసింహులు, ఇర్ఫాన్, శరత్, తరుణ్, సి. కళ్యాణ్, బైనేని సురేష్ పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఆర్థికపరమైన ఇబ్బందులు

ఉద్యోగ సంఘాల ఆత్మీయ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నా రని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. కడపలో ఆంధ్రప్రదే శ్ ఉద్యోగుల సంఘం సమావేశం ఆదివారం జెడ్పి హాల్లో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనాన్షియల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించి సిపిఎస్ ఉద్యోగుల సొమ్మును ఇతరత్రా వాటికి ఉపయోగించి అందరిని ఇబ్బందులు పెట్టారన్నారు. సిపిఎస్ ఉద్యోగులకి వాళ్ళ జీతాల నుండి 10 శాతం కట్ చేసి ప్రభుత్వము 10 శాతం కలిపి వారి అకౌంట్లలో కలప మని పీఎఫ్ ఆర్డీ చట్టం నిర్దేశించారు వాటిని కూడా చెల్లించకుండా వారి ఖాతాలలో జమ చేయకుండా ఉల్లం ఘన లు గత ప్రభుత్వం చేసిందన్నా రు.అనేక దపాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. జీతాలు, పెన్షన్లు ఒకటో తారీకు చెల్లించకుండా రాజు గారి దయా,ప్రభువుల వారి భిక్ష గా మారిందన్నారు.గత్యంతరం లేక మా ఆర్థికపరమైన చెల్లిపులు చేయాలని,చట్టబద్ధంగా చేయాలని నాటి గవర్నర్ ను కలిశానని,నాయ కత్వం వహించానని నన్ను నా కుటుంబ సభ్యులను కేసులు పెట్టి వేదించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు వి రఘురామ నాయుడు, జిల్లా కార్యదర్శి జె.సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం కృష్ణ ప్రసాద్, జిల్లా ట్రెజరర్ జీవి. చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు మురళి, జిల్లా సహాయధ్యక్షులు డాక్టర్ వెంకట చంద్ర రెడ్డి, నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సతీష్, కార్యవర్గ సభ్యులు సభ్యురాలు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అనంతపురమ్మకు పొంగళ్ళు

(వీశాలాంధ్ర-నందలూరు : కడప చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు కన్యక చెరువు సమీపంలో వెలసిన శ్రీ అనంతపురమ్మ తల్లికి ఆదివారం భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగళ్లను సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. కన్యకా చెరువు అలుగు పారితే నందలూరు గ్రామపంచాయతీలోని ప్రజలు అమ్మవారికి పొంగళ్ళు సమర్పించుకోవడం ఆనవాయితీ. నాలుగు సంవత్సరాల తర్వాత ఈ ఏడాది అలుగు పారడంతో ప్రజలు అమ్మవారికి ఉత్సవం నిర్వహించారు. ఉదయాన్నే ఆలయం వద్దకు చేరుకున్న మహిళలు స్వయంగా కట్టెల పొయ్యి పై పొంగళ్లను తయారు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు గంటా గోపాలకృష్ణ, కన్యకా చెరువు నీటి సంఘం అధ్యక్షులు భూశెట్టి వెంకటసుబ్బయ్య, బెస్త సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, పెంచలయ్య, బాబు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో...

విశాలాంధ్ర-తొండూరు: చలికాలంలో మంచు కురవడం సహజమే. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువ కావడం, ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోవడం దీని ప్రభావం వల్ల మంచు కురవడం జరుగుతోంది. ఉదయం 10 గంటల వరకు మంచు కమ్మేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒక దశలో ఎదురెదురుగా వస్తున్న వాహనం కూడా కనిపించనంత మంచు కమ్ముకుంటుంది. ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా పడిపోవడంతో 10 గంటలు దాటితే గాని సూర్యుడు దర్శనం ఇవ్వడం లేదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇప్పట్లో మంచు తగ్గేదిలేదు ఉష్ణోగ్రతలు పెరిగేటట్లు కనిపించలేదు. అయితే ఈ మంచు ప్రభావం వల్ల పలు రకాల పంటలకు ఉపశమనం కలిగించే అవకాశం ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. అలాగే తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల పొలాలకు కూడా కొంత మేలు జరుగుతుందని తదుపరి పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని రైతులు తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితుల్లో మంచు కమ్మేస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

సబ్ జూనియర్ హాకీ ఛాంపియన్ కడప

విశాలాంధ్ర- కడప రూరల్: ఈ నెల 17 నుంచి ఆదివారం వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి బిటి కళాశాలహాకీ మైదానంలో నిర్వహించిన 14వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ బాలుర అంతర్ జిల్లాల హాకీ పోటీలలో కడప జట్టు ప్రథమ స్థానం సాధించి చాంపియన్‌గా నిలిచింది. డిఫెండింగ్ చాంపియన్ కడప జట్టు క్వార్టర్ ఫైనల్లో 4-0 కాకినాడ పై నెగ్గి , సెమీఫైనల్ లో తిరుపతి జట్టు పై 6-1 తేడాతో విజయ ఢంకా మోగించి, ఫైనల్లో అనకాపల్లి జట్టుపై హోరా హోరీగా పోరాడి నిర్ణీత సమయంలో సమయంలో 1-1 డ్రా కాగా 8 సెకండ్ల షూట్ అవుట్ లో 3-1 తేడాతో కడప జట్టు విజయం సాధించి పలువురి ప్రశంశలు పొందింది. విజయం సాధించిన కడప జట్టు క్రీడాకారులను కోచ్ దివాకర్ మేనేజర్ ఖాదర్ మొహియుద్దీన్ హాకీ కడప జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శేఖర్ , ప్రెసిడెంట్ రవి చంద్ర, చైర్మన్ శ్రీనివాసులు ,మరియు కడప జిల్లా సీనియర్ హాకీ క్రీడాకారులు అభినందనలు అలాగే జిల్లా జట్టుకు టీ షర్ట్స్ స్పాన్సర్ చేసిన దాత పిఈటి ప్రవీణ్ కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులుగా జయ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులుగా సంబేపల్లెకు చెందిన మిరియాల జయ నారాయణరెడ్డి నియమించినట్లు ఆదివారం తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రారెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.సంబేపల్లె మండలం శెట్టిపల్లి గ్రామం సడిపిరివాండ్లపల్లికి చెందిన మిరియాల నాగిరెడ్డి కుమారుడు జయ నారాయణరెడ్డి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీలో ఉంటూ రైతుల ప్రయోజనాల కోసం రెడ్డి కమ్యూనిటీ సభ్యుల సమస్యలపై ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తనకిచ్చిన పదవికి క్రమశిక్షణతో నిస్వార్థంగా పనిచేసే సభ్యుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులుగా నియమించినందుకు అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌళిక వసతులను పూర్తి చేయాలి

అధికారులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ఆదేశం

విశాలాంధ్ర-కడపరూరల్: సింహాద్రిపురం మండలం లోని కాంబల్లెలో నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులకు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం కాంపల్లెలో హౌసింగ్ పీడీ రాజారత్నంతో కలిసి ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016- 17 సంవత్సరంలో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పేరిట 42 ఇళ్లను మంజూరు చేశారన్నారు. అయితే అప్పట్లో ఇంటి నిర్మాణాలు చాలావరకు పూర్తి కావడంతోపాటు, సిసి రోడ్డు సైతం వేయడం జరిగిందన్నారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పట్ల నిర్లక్ష్యం కారణంగా నేటికీ లబ్ధిదారులకు వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. కాలనీలో డ్రైనేజీ, తాగునీటి సంబంధించి పనులను పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ నియోజవర్గంలోనే ఓ మోడల్ హౌసింగ్ కాలనీగా తీర్చిదిద్దడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ఈ ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ రమణారెడ్డి, ఏఈ వాసుదేవ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు 6 మండలాల్లో మహిళలే అధికం

7 వేలకు పైగా పెరిగిన ఓటర్లు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ-2025లో భాగంగా ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం జమ్మలమడుగు నియోజకవర్గంలో 315 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,42,482 మంది ఓటర్లు ఉన్నట్లు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆరు మండలాల్లో పురుషులతో పోల్చితే మహిళా ఓటర్లు 7,057 మంది అధికంగా ఉన్నారు. గతేడాది ఆగష్టు 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు బీఎల్ వోలు ఇంటింటి సర్వే చేశారు. మృతులు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల తొలగింపుతో పాటు ఈ ఏడాది జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు కొత్తగా ఓటు హక్కు కల్పించేందుకు ఫారం-6 దరఖాస్తులు స్వీకరించారు. వాటిపై విచారణ అనంతరం ఈ తుది జాబితాను ప్రకటించారు. నియోజకవర్గంలో 2024లో మొత్తం ఓటర్లు 2,42,742 మంది కాగా... ప్రస్తుతం ఆ సంఖ్య 2,42,482కు చేరింది. వీరిలో పురుషులు 1,17,705, మహిళలు 1,24,762 మంది ఉన్నారు. ఆయా జాబితాలను పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోలకు అందజేశారు.

నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు మండలం:

జమ్మలమడుగు: పురుషులు: 30,220 మహిళలు: 32,576 పెద్దముడియం: పురుషులు: 12,244 మహిళలు: 12,836 మైలవరం: పురుషులు: 16,059 మహిళలు: 16,648 కొండాపురం: పురుషులు: 16,850 మహిళలు: 18,068 ముద్దనూరు: పురుషులు: 13,189 మహిళలు: 14,000, ఎర్రగుంట్ల: పురుషులు: 29,143 మహిళలు: 30,634.

సరికొత్తగా సచివాలయ వ్యవస్థ !

- జనాభా ఆధారంగా ఉద్యోగుల కేటాయింపు
- యర్రగుంట్ల అర్బన్, మండలంలో 23 సచివాలయాలు
- ఇక ధ్రువ పత్రాలపై ప్రభుత్వ చిహ్నం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలనే యోచనతో గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై తగిన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఉద్యోగులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ వచ్చారు. ప్రభుత్వం మారినా వారి ధోరణిలో మార్పు రాకపోవడంతో ఈ వ్యవస్థలను ప్రక్షాళన చేసే దిశగా కూటమి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను హేతుబద్ధీకరణ చేయాలని నిర్ణయించింది.

దూరం, జనాభా ఆధారంగా : హేతుబద్ధీకరణలో భాగంగా కనీసం 2500 జనాభా లేదా 5కి.మీ. పరిధిలో ఒక సచివాలయం ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీంతో పాటు ఉద్యోగులను బహుళ ప్రయోజన, సాంకేతిక, ప్రజా ప్రయోజన విభాగాల కార్యదర్శులుగా విభజించనున్నారు. హేతుబద్ధీకరణతో అందరి ఉద్యోగుల సేవలు ఒకేలా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. అదనంగా ఉన్న ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి ఆస్పిరేషనల్ కార్యదర్శులుగా నియమించి వారి ద్వారా ఏఐ, డ్రోన్ సాంకేతికతను గ్రామాల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. హేతుబద్ధీకరణ అనంతరం గ్రామ, వార్డు సచివాలయాలకు పంచాయతీ కార్యదర్శి-వార్డు పరిపాలన కార్యదర్శులు ప్రధాన అధికారులుగా ఉండనున్నారు. సచివాలయాలను నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి కల్పన కార్యాలయాలుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందికి బహుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. సచివాలయాల ద్వారా అందజేసే ధృవపత్రాలపై ప్రభుత్వ చిహ్నం మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. కొత్త మార్పులకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాల్సి ఉందని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు.

సార్ మీ ప్రోత్సాహమే మా బలం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సార్ మీ ప్రోత్సాహమే మా బలం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి రెండు చేతులు జోడించి నమస్కరించడంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రూపానందరెడ్డి ని భుజం తట్టి ప్రోత్సహించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి మైదుకూరు కు వచ్చిన సమయంలో ముక్కా రూపానందరెడ్డి, సతీమణి తెలు గు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు విశాల్ రెడ్డి,సాయి వికాస్ రెడ్డి చంద్రబాబు కు పూలబొకే అందజేసి హృదయ పూర్వక అభినం దనలు తెలిపారు. చంద్రబాబుకు అభినందనలు తెలియజేయడం ద్వారా ఎమ్మెల్యే, రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు ఆయన పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. నియోజక వర్గంలో కూటమి నాయకులతో కలసి సమన్వయంతో పనిచేసి అద్భుత ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. విమర్శలు ఆరోపణలు పక్కన పెట్టి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యక్రమాలు కొనసాగిస్తూ ముందుకు పోవాలని సూచించారు. ప్రతి పని ఒక బాధ్యతగా చేయాలన్నారు. అభివృద్ధి పనులు చేసినప్పుడు జీవితకాలం గుర్తు ఉండే విధంగా చేయాలన్నారు.

సీఎం పర్యటన విజయవంతంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు

విశాలాంధ్ర - మైదుకూరు : ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసినందుకు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు మరియు ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అన్నారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి తోడ్పడిన జిల్లా కలెక్టర్ కి, జాయింట్ కలెక్టర్ కి, జిల్లా ఎస్పి కి, బద్వేల్ ఆర్డిఓ కి , మునిసిపల్ కమీషనర్ కి, మైదుకూరు తాహసిల్దార్ అన్ని విభాగాల అధికారులకు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి నా ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.మరియు ప్రత్యేకించి మా పాత్రికేయ మిత్రులకు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ధన్యవాదములు తెలియజేస్తున్నాను అన్నారు.